# RAF SECTOR

## NEWS CLIP

## 02/04/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Andhra Jyoti (Kadapa,AP)**

# LADAYI JAGADA SE DOOR RAHO.

# గొడవలకు దూరంగా ఉండండి



మాట్లాడుతున్న సీఐ జయానాయక్

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 1: ఎన్నికల నేపథ్యంలో గొడవలకు దూరంగా ఉండాలని త్రీటౌన్ సీఐ జయానాయక్ అన్నారు. సోమవారం త్రీటౌన్ పరిధిలోని కూడలిలో ఆయన ప్రజలతో సమావేశమై మాట్లాడారు. రాజకీయ నాయకులు తమస్వలాభం కోసం మిమ్ములను ప్రలోభపెట్టి గొడవల్లో వాడుకోవాలని చూస్తారని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. గొడవల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా గొడవలు, ఘర్షణలు జరిగే అవకాశం ఉంటే పోలీసులకు ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజల సహకారం కావాలన్నారు. సమావేశంలో ఎస్ఐ అరుణ్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## Andhra Prabha (Kadapa,AP)

# ఖనిజ సంపదను దోచుకొని జైలుకెళ్లొచ్చిన జగన్







పులివెందులలో మోహరించిన కేంద్ర బలగాలు

## సీఎం పర్యటనకు పటిష్టమైన బందోబస్తు

### భద్రతా చర్యలను పరిశీలించిన ఎస్పీ

**పులివెందుల అర్బన్, ఏప్రిల్ 1 (ప్రభన్యూస్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందుల పర్యటన సందర్భంగా పులివెందుల్లో ఎన్నడూ ఎరుగని రీతిలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కడప జిల్లాకు విచ్చేశారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం ఆయన హెలికాప్టర్‌లో జమ్మలమడుగు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం జమ్మలమడుగు నుండి హెలికాప్టర్‌లో పులివెందులకు చేరుకున్నారు. ముఖ్యమంత్రి పులివెందుల ఎన్నికల ప్రచారం నిమిత్తం పులివెందులలో పటిష్టమైన పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలైన సీఆర్పీఎఫ్, సీఎంఎస్ఎఫ్, 6మంది డీఎస్పీలు, 25 మంది సీఐలు సుమారు 100 మంది ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుల్స్, హోంగార్డులతో బందోబస్తు నిర్వహించారు. ఎస్పీ అభిషేక్ మహంతి సోమవారం మధ్యాహ్నం నుంచి పట్టణంలో తిరుగుతూ పోలీసులకు తగు సూచనలు, సలహాలు ఇస్తూ బందోబస్తును పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందులకు అనుకున్న సమయానికంటే 2.30గంటలు ఆలస్యంగా చేరుకున్నారు. చంద్రబాబు నాయుడు స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థాన సమీపంలో ప్రచార రథంపై నుంచి సుమారు 25 నిమిషాలు తన ప్రసంగాన్ని

*कडप्पा ¼आन्ध्रा प्रदेश ) में चन्द्र बाबू नायडू की रैली और मीटिगॅ के दौरान तैनात आर.ए.एफ. एंव पुलिस पार्टी*

## Eenadu (Kadapa,AP)

# నేడు జమ్మలమడుగులో 144 సెక్షన్

ఈనాడు
2.4M ఫాలోయర్‌లు

అనుసరించబడినవి



25 మార్చి 2019 3:20 AM

**జమ్మలమడుగులో డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాల కవాతు**

పెద్దముడియం(జమ్మలమడుగు), న్యూస్‌టుడే: నామినేషన్‌లు వేసేందుకు సోమవారం చివరి రోజు కావడంతో జమ్మలమడుగు పట్టణంలో పోలీసు బలగాలు మోహరించాయి. రెండు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్‌లు వేయనున్న దృష్ట్యా భారీ బందోబస్తుతోపాటు పట్టణంలో 144 సెక్షన్ విధించి 30 యాక్టు అమలు చేయనున్నారు. పట్టణంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడకూడదని ర్యాలీలు, బహిరంగ సభలను నిషేధించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఆదివారం

## Eenadu (Kadapa,AP)

నేపథ్యంలో ఉత్కంఠ భరితంగా పరిస్థితులు నెలకొనగా నిఘా కట్టుదిట్టం చేశారు. పులివెందుల రోడ్లపై బలగాలను మోహరించి చంద్రబాబు పర్యటన సాగినంత సేపు పహారా కాశారు.



అభిమానికి ఆదరింపు : పులివెందులలో చంద్రబాబు ప్రచారం ముగించుకుని వెనుదిరిగి వెళ్తున్న సమయంలో ఓ అభిమాని తాను తెచ్చిన నాగలి నమూనాను చంద్రబాబుకు బహూకరించేందుకు ప్రయత్నించారు. భద్రతా కారణాల దృష్ట్యా సిబ్బంది అతన్ని పక్కకు పంపారు. పట్టువిడవని ఆ అభిమాని ఉత్సాహం చూసిన బాబు వాహనంలోకిఎక్కేసమయంలో నాగలిని అందుకున్నారు. దాంతో ఆ అభిమాని ఆనంద పరవశుడయ్యాడు.

అభివృద్ధి కావాలా జనం ఆలోచించాలని కోరారు.





తరలివచ్చిన అభిమానం : చంద్రబాబు జమ్మలమడుగు, పులివెందుల ఎన్నికల ప్రచారంలో అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. రోడ్లన్నీ జనంతో కిక్కిరిసిపోయి పసుపుమయంగా మారాయి. చివరి వరకు ఉత్సాహంగా కేకలు వేస్తూ సందడి చేశారు. ప్రజల కోసం తెదేపా నేతలు విరివిగా మజ్జిగ ప్యాకెట్లు, నీరు అందుబాటులో ఉంచారు. పులివెందులలో ఊహించని రీతిలో జనం చంద్రబాబు కార్యక్రమానికి హాజరయ్యారు. పాతబస్టాండు కూడలిలోని నాలుగు వీధులు జనంతో నిండిపోయాయి. ప్రతిపక్ష పార్టీ అధినేత కంచుకోటలో తెలుగుతమ్ముళ్లు భారీగా హాజరయ్యారు రింగ్‌రోడ్డులోని హెలిప్యాడ్ నుంచి పాతబస్టాండు కూడలి వరకు చంద్రబాబు రోడ్ షో నిర్వహించగా వాహనం వెంట పరుగులు పెట్టారు. పలువురు నాయకులు తెదేపాలో చేరగా చంద్రబాబును కార్యకర్తలు గజమాలలతో సత్కరించారు. పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ అభిషేక్ మొహంతి ముందు రోజే పులివెందులకు చేరుకుని పరిస్థితిపై ఆరా తీశారు. వివేకా హత్యానంతర పరిణామాల నేపథ్యంలో ఉత్కంఠ భరితంగా పరిస్థితులు నెలకొనగా నిఘా

*कडप्पा ¼आन्धा प्रदेश ) में चन्द्र बाबू नायडू की रैली और मीटिगॅ के दौरान तैनात आर.ए.एफ. एंव पुलिस पार्टी*

## Photos of Deployment/ Fam-Ex Of RAF










**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**